# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 25 జులై, 2024 | పేజీలు : 07


## ప్రమాదకరంగా కొండాపురం రోడ్డు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని కొండాపురం కు వెళ్లే రోడ్డు భారీ వర్షానికి కోతకు గురైంది దీంతో ఆ రోడ్డు నుండి వెళ్లే వాహనదారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు అందులో పడితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది గత మూడు రోజుల కురుస్తున్న వర్షానికి రోడ్డు కోతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు మూడు నెలల క్రితం రోడ్డుకు మొరం పోసి గుంతలను పూడ్చారు. వర్షం కారణంగా భారీ వరద వల్ల కోతకు గురై ప్రమాదకరంగా మారింది ఇప్పటికైనా అధికారులు స్పందించి కొండాపురం రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మళ్లీ సెంచరీకి చేరిన టమాట

### చుక్కలు చూపిస్తున్న కూరగాయల ధరలు
### దిగుబడి తగ్గడంతోనే ధరల పెరుగుదల



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** టమాట మళ్లీ సెంచరీకి చేరింది. పది రోజుల క్రతం వరకు కిలో రూ.60 వరకు ఉన్న ధర ఒక్కసారిగా రూ. 100కు చేరింది. అందరికీ అందు బాటు ధరలలో ఉండి అన్ని కూరలలో వాడుకునే టమాట అమాంతం పెరగడంతో సామాన్యులకు భారంగా మారింది. సాధారణంగా వర్షకాలంలో కూరగాయల ధరలు తగ్గాలి.. కాని ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా ఉంది. గత కొంత కాలంగా కూరగాయల ధరలు ఆకాశాన్నంటున్నాయి. వేసవిలోనే ముఖ్యంగా అందరూ మెచ్చే టమాట ధర ఏకంగా సెంచరీ కొట్టింది. అప్పటి నుండి సామాన్యులకు టమాటా చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం కిలో ధర రూ. 100 పలుకుతుండటంతో చాలా మంది టమాటాకు టాటా చెబుతున్నారు. టమాటతో పాటు ఇతర కూరగాయల ధరలకు కూడా రెక్కలొచ్చాయి. క్యాబేజి, క్యాప్సికమ్, క్యారెట్, సోయాబీన్, బీరకాయ, బెండ, వంకాయ ధరలు పెరగడమే తప్ప తగ్గడం లేదు. మరోవైపు ఉల్లిగడ్డ, పచ్చి మిర్చి ధరలూ ఆకాశన్నంటాయి. ఉల్లిగడ్డ కిలో రూ.50 పలుకుతుండగా పచ్చి మిర్చి కిలో రూ 100కు చేరింది. వీటితో పాటు పుదీనా, కొత్తిమీర, ఇతర ఆకు కూరల ధరలు కూడా పెరిగాయి. వీటిలో టమాట రైతు బజార్లలోను నిర్ణయించిన ధరకు మించి విక్రయాలు సాగిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. కిలో రూ. 51 ఉంటే 70కి తగ్గకుండా అమ్ముతున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే పుచ్చులు, మచ్చలున్న మెత్తటి టామాటాలు తీసుకోవాలంటున్నారని వాపోతున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో రూ. 90 నుంచి 100 వరకు విక్రయాలు సాగిస్తుండటంతో చాలా మంది మధ్య తరగతి వినియోగదారులు అసలు టమాటాల వైపే చూడటం లేదు. ప్రతీ రోజు నగరంలో రైతు బజార్లకు 6 వేల క్వింటాళ్ల టమాటాలు వచ్చేవి. తొలకరి పంట చేతికందక ప్రస్తుతం 2.5 నుంచి 3 వేల క్వింటాళ్లు వస్తోందన్నారు. దీంతో డిమాండ్ పెరిగి ధర కొండెక్కిందని వ్యాపారులు అంటున్నారు. సెప్టెంబరు వరకు దిగుబడి వచ్చే పరిస్థితి లేక పోవడంతో ధరలు ఇలాంగే ఉండే అవకాశముందని చెబుతున్నారు. గత వేసవిలో దిగుబడి తగ్గడంతో ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా కూరగాయల సాగు పడిపోవడము కూడా కారణమని చెబుతున్నారు.

# శునకాల బాధ తీరేనా

### గ్రామల్లో రోజురోజుకు పెరుగుతున్న కుక్కల దాడులు
### నివారణ చర్యల కోసం ఎదురుచూపులు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట మండల గ్రామాల్లో రోజు రోజుకు కుక్కల భయం పెరుగుతుందని.కుక్కా టుకు గురై ఇంజక్షన్లు వేయించుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకు ప్రభుత్వ,ప్రవేటు ఆసుపత్రిలో పెరుగుతుంది. టేకుమట మండలంలోని రామ కృష్టపూర్(వి), వెలిశాల,పెద్దంపల్లి, పంగిడిపల్లి, గ్రామల్లో విఫరితంగా కుక్కల బెడద ఉందని స్థానికులు తెలుపుతున్నారు.రామ కృష్టపూర్ (వి) గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్నా వృధ్యప్యంలో ఉన్నా ఆకునూరి చంద్రమ్మను కుక్కలు దాడి చేయాగా తీవ్ర గాయాలతో ఎంజిఎం ఆసుపత్రితో ప్రాణపాయ స్థితిలో ఉందని,పెద్దంపల్లి లో శాస్త్రాల శంకరమ్మ ఆరుబయట వంట పాత్రలు కడుగుతుండగా ఆమెపై కుక్కలు దాడి చేశాయి, ఇంట్లో నిద్రిస్తున్న ఎర్రవెల్లి నరేష్ పై దాడి చేశాయి,వెలిశాలలో పెండం రాజమల్లు,రాజేశ్వర్ రావు పంగిడిపల్లి,వెలిశాల,పెద్దంపల్లి గ్రామలల్లో 20 మందిని వీధి కుక్కలు పైచాచికంగా గాయపరిచాయి.

### బయటకు వెళ్ళాలంటే భయం భయం..

గ్రామల్లో విధి కుక్కల సంతతి పెరగడంతో ప్రజలు పిల్లలను కాపాడుకోవడానికి భయందోళన చెందుతున్నారు. ఒక్కప్పుడు గ్రామల్లో ఏదో ఒక్క కుక్క ఉండేవి ఇప్పుడు ప్రతి వీధిలో కుక్కలు సముహంగా సంచరిస్తున్నాయి. ఇండ్ల నుంచి బయటకు రావలంటే భయపడుతున్నారు. మండల కేంద్రం ప్రధాన కూడలిలో రోడ్డుపైన గుంపులుగా ఉన్న కుక్కలు ఒక్కసారిగా వాహనం పైకి ఆరుస్తాయాని వాటికి దొరికితే ఇక అంతే సంగతి అంటూ ...పలువురు ప్రయాణికులు ఆవేదన వక్తం చేస్తున్నారు.

### వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడండి

వీధి కుక్కలు చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు రోజు రోజుకు దాడి చేస్తున్నాయని కుక్కల నుంచి ప్రజలను కాపాడలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ వీధి కుక్కలు దాడి చేసిన కుటుంబాలను అదుకోవాలని అన్నారు.జిల్లా ఉన్నాతాధికారులు స్పంధించి తక్షణమే గ్రామలలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత పాటించాలి

### ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో ఆందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** కల్హేర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల సామాజిక ఆరోగ్య కేంద్రం నిజాం పేట మండలం లోని ట్రైబల్ వెల్ఫేర మిని గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తనిఖీ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వ్యాదుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉంటూ విద్యార్థుల ఆరోగ్యమే ద్యేయంగా పాఠశాలలో పచ్చదనం పారిశుద్ధ్య కార్యక్రమాలు చపట్టాలని త్రాగునీరు. కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి తద్వారా త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ ,పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాదుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా నీళ్ల ఆహార కల్తీ వల్ల డయేరియా వంటి వ్యాదులు ప్రబలుతాయని ప్రజలు జాగ్రత్తలతు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుద్ధ్యం ఆహార తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. దోమలు నివారణ చర్యలు పాటించాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వన మహోత్సవంలోభాగంగా ప్రతి పాఠశాలల్లో ఆవెన్యూ డ్రైవ్ చేపట్టాలన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయిాలని సూచించారు. నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం విస్తరించే విధంగా ఉండాలన్నారు. వైద్యులు సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రి వేళ్లలో డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. అత్యవసవర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే రోగులను పంపాలని ప్రైవేటు ఆసుపత్రులకు రోగులను పంపించవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంల నారాయణ ఖేడ్, ఆర్‌డిఓ అశోక్, చక్రవర్తి, తహసీల్దార్లు నాగజ్యోతి, వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీనివాసులు ఆరోగ్య కేంద్రం సూపరెంటెండెంట్ అనిల్ రెడ్డి, గురుకుల ఉపాధ్యాయులు నిర్మల ,పుష్ప, లత, ఉపాద్యాయులు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాలు

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా ప్రత్యేక ఋణాలు ఇవ్వాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జిల్లాలోని కల్హేర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మహిళా సమాఖ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అబివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక రకాల ఋణాలను రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకు లీంకేజీ ఎస్ హెచ్ జి లింకేజ్ మండల సమైక్య జిల్లా సమైక్య సిఐఎఫ్ నిధులతో సంఘాలకు ఋణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంద రంగాలతో పాటు ఆయా మండలాలకు కేంద్రాలు గ్రామాలలో ఏలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి లాబాలు వస్తాయి అలాంటి యూనిట్లను స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెటర్నరీ విభాగంలో పాడి గేదేల పెంపకం, డైరీ ఫామ్, ఏర్పాటు కోళ్ల పారాలు కస్టం హిరంగ్ సెంటర్ క్యాంటీన్ లు ఇతర ఆహార శుద్ధి యూనిట్లు పాల కేంద్రాల ఏర్పాటు లాంటి పథకాలు, ఉన్నట్లు తెలిపారు . మహిళలు ఏ యూనిట్ ఏర్పాటు కోసం ఋణాలు తీసుకుంటున్నారో ఆ యూనిట్లను ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా నిర్వహించినప్పుడే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి ఆసరాగా నిలుస్తారన్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం డిఆర్డివి మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని వారి వారి గ్రామాలలో మండల కేంద్రాలలో లాభాలు వచ్చే యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిడి ఆర్‌డిఓ జ్యోతి అదనపు డిఆర్‌డిఓ జంగారెడ్డి, ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి ఎమ్‌పి డిఓ మహిళా సమైఖ్య అద్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీ



**ప్రజాపక్షం/వాజేడు :** బైకును కారు ఢీకొన్న సంఘటన వాజేడు మండలంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వాజేడు గ్రామానికి చెందిన సొగలం రాధిక, భర్త ఎర్రబాబులకు తీవ్ర గాయాలయ్యాయి. రాధిక వృత్తి రీత్యా వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులను నిర్వహిస్తుంది. రోజు వారీగా విధులకు హాజరవ్వడం కోసం వాజేడు నుండి తన భర్త ఎర్రబాబుతో కలిసి వెంకటాపురం వెళ్తున్న క్రమంలో జగన్నాధపురం హనుమాన్ సెంటర్ వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో ఎర్రబాబుతో కలిసి వెంకటాపురం వెళ్తున్న క్రమంలో జగన్నాధపురం హనుమాన్ సెంటర్ వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో ఎర్రబాబు కాళ్లకు గాయాలయ్యాయి. రాధికకు బలమైన గాయం తలకు తగలడంతో వారిద్దరిని 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు.

## డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** గురువా రం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2 డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలుపవచ్చని, సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు. 995926048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడవచ్చని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలిపారు.

## ఘనంగా గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కొహెడః** సిద్ధిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో యువసేన మండల అధ్యక్షుడు ఎండి ఓవేజ్ సీనియర్ యూత్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్ ఆధ్వర్యంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి వంశీధర్ రెడ్డిని శాలువతో సన్మానించి, భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, వంశీధర్‌రెడ్డి అభిమానులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బాలసదనం, సఖీ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి :** సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనం, శిశు గృహాను గురవారం జిల్లా కలెక్టర్ అకస్మీకంగా తనిఖీ చేశారు. బాలనదనంలో ఉన్న పిల్లల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సంబంధించిన వంటగది, పిల్లల డార్మింటరీ , టాయ్‌లెట్స్‌ను పర్యావేక్షణ చేసి పిల్లలకు ఏలాంటి అసౌకర్యం లేకుండ చూసుకోవాలన్నారు. పిల్లలకు సంబంధించిన భోజనం, మెనును చూసి వాటికి ఎంత ఖర్చవుతుందని, పిల్లలకు ఎంత అమోంటు ఎక్కడ నుండి వస్తుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వర్షాకాలం హోమ్‌ను పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని సంబధిత హోం సూపరింటెండెంట్‌ను చెప్పినట్లు తెలిపారు. ఆనంతరం శిశుగృహాను వీక్షించారు. శిశుగృహాలో పిల్లలు ఎంతమంది ఉన్నారని, పిల్లలను దత్తాత ఇచ్చారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిశుగృహాలో ఉన్న 4 నెలల పాప లాస్యను ఎత్తుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న పిల్లలకు మీరే అలాన, పాలన, రక్షణతో తల్లిలాగ ప్రేనతో చూసుకోవాలన్నారు. శిశుగృహాలో పిల్లలకు టాయ్‌లెట్స్ ఇబ్బంది ఉందని, సిబ్బంది చెప్పటంతో తప్పకుండ తొందరలోనే టాయ్‌లెట్స్ కట్టిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారధ, బాలల పరిరక్షణ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.సిద్ధిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆవరణలో ఉన్న సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించారు. కలెక్టర్ మను చౌదరి సఖీ కేంద్రం పరిశీలించి నిర్వహణపై ఆరా తీశారు. సఖీ కేంద్రం నిర్వహించటానికి అవసరమైన నిధులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. సిబ్బంది బాధిత మహిళలకు అండగా ఉండేలా విధులు నిర్వహించాలన్నారు. ఏదైన గృహహింసకు గురైన వారు



సఖీ కేంద్రాన్ని సంప్రదిస్తే వెంటనే స్పందించి వారి వద్దకు వెళ్లి సఖీ కేంద్రానికి తీసుకొచ్చి అవసరమైన సహాకారం అందించాలన్నారు. బాధితులను, బాధ్యులను పిలిపించుకొని విడి,విడిగా కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని, అవసరమైన వారికి లీగల్‌గా సహకారం అందించాలన్నారు. బాధితులు ఐదురోజుల పాటు కేంద్రంలో ఉండేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ప్రక్కన ఉన్న భరోసా సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలను తెలుసుకొని నెల రోజుల్లో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. 24 గంటల పాటు మహిళలకు అందుబాటులో ఉండి అవసరమైన మహిళలకు రక్షణ, న్యాయ సహాయం కోసం కౌన్సిలింగ్ సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడ నూతనంగా నిర్మిస్తున్న బాలరక్ష భవన్‌ను పరిశీలించి మిగిలిన చిన్న పనులను త్వరగా పూర్తి చేసి మహిళ అభివృద్ధి శిశుసంక్షేమ శాఖకు అందించాలని కంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి, బాలసదనం, సఖి కేంద్రం, భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేయాలి..

### విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు..



**ప్రజాపక్షం/బెజ్జంకి :** గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పాఠశాలలు,కాళాశాలలు,గ్రామాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సీపీ సందర్శించారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ పోలీస్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్విస్టిగేషన్ చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు తగు చర్యలు తసుకోవాలని ప్రజలకు ఎల్లవేలాల అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామాల్లో పట్టణాల్లో సీసీ కెమోరాల ఉపయోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించి పని చేయని సీసీ కెమోరాలను వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులతో కలిసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించి అందుబాటులోకి తేవాలని అన్నారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచు గ్రామాలను సందర్శించాలని సూచించారు.విధి నిర్వాహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు,అవార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కర్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ మధు,సిద్ధిపేట రూరల్ సిఐ శ్రీను,సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ కమలాకర్,ఐటి సెల్ ఎస్ఐ నరేందర్,ఎస్ఐ కృష్ణారెడ్డి,ఏఎస్ఐ శంకర్ రావు,హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య,కనుకయ్య,అంజయ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'విశిష్ట వ్యక్తి' పురస్కార గ్రహీత రంగాచారికి సన్మానం



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్‌:** తెలంగాణ శ్రీ వైష్ణవ సం ఘం వారు పలు రంగాలలో విశేష కృషి చేసిన వారికి అందించే "విశిష్ట వ్యక్తి" పురస్కారం టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా అధ్యక్షుడు,సిద్ధిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారికి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధిపేట అర్బన్ మండల ప్రెస్‌క్లబ్ కమిటి తరుపున రంగాచారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగాచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రిక,మీడియా రంగంలో పనిచేస్తున్న తనకు తోటి జర్నలిస్టులు,వీడియో కెమెరా జర్నలిస్టులు ఎంతగానో సహకరించారని అన్నారు. వారందరి సహకారంతో ఈ రోజు శ్రీవైష్ణవ సేవా పురస్కారం తన కు దక్కిందని తెలిపారు. తనకు పురస్కారం అందించిన శ్రీవైష్ణవ సేవా సంఘానికి,అన్ని వేళల్లో సహాయ సహకారాలు అందించిన తోటి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సంజీవ రెడ్డి,రంగదాంపల్లి శ్రీనివాస్,అర్బన్ ప్రెస్‌క్లబ్ కమిటి అధ్యక్షుడు సతీష్,ఉపాధ్యక్షుడు మరుపల్లి స్వామిగౌడ్,ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలో నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపుమేరకు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, ఎండి పాష, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దృశ్యంత్‌రెడ్డి, సంపంగి సాలయ్య, బీరం నాగిరెడ్డి, రావుల సతీష్, దొంగల సురేష్, బాబు, రవి, వేణు, నరేందర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

### రాయపర్తిమండల కేంద్రంలోని




మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ మండల పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం బిఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ నాయకులు చిన్నాల రాజబాబు, భాషబోయిన సుధాకర్, ఉబ్బని సింహాద్రి, చిల్వేర్ సాయి, నవీన్, ఐత రవి, మధు, గారే నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ములుగు జిల్లా కేంద్రంలో....




బిఆర్‌ఎస్ వర్కింగ్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ములుగు ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జంపన్న మాట్లాడుతూ కెటిఆర్ ఇటువంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అదేవిధంగా కెటిఆర్ సేవలు ఐటి రంగంలో మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ములుగు డిస్ట్రిక్ట్ నాజర్ ఖాన్, నాయకులు గుండారపు రాజు, రాజేందర్, రిటైర్డ్ ఆర్మీ అన్నారపు నాగార్జున, చంటి, పాడియా, గణేష్, పవన్, వేణు , శ్రీకాంత్, మహేష్, సురేష్, కమలేష్, రవి, సూరిబాబు, వరుణ్ తేజ్, బాలు, వినాయక్, గోవర్థన్, తదితరులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని వారికి జరిమానాల విధింపు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపి పట్టుబడిన ఇద్దరిని వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 2000 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులంతా అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 22 మందికి రూ. 29 వేలు జరిమానాలు విధించినట్లు తెలిపారు.

## మెదక్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణ పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు నీరుడి రాము, రవి ఓ కేసుకు సంబంధించి ఫిర్యాదుదారుడి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదు వచ్చింది. దానిపై విచారణ చేపట్టగా కానిస్టేబుళ్లు డబ్బులు డిమాండ్ చేసింది నిజమని తేలడంతో వారిద్దరిని సస్పెండ్ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా సిబ్బంది ఎవరు కూడా పోలీస్ శాఖకు చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించకూడదని, అలా ఎవరైనా చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పరిశుభ్రత పాటించని హోటళ్లకు జరిమాన..



**ప్రజాపక్షం/రామాయంపేట :** సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు పరిశుభ్రతపై దృష్టి సారించారు. బుదవారం మున్సిపల్ కమీషనర్ దేవరాజు ఆదేశాల మేరకు సిబ్బంది పట్టణంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్బంగా పరిశుభ్రత పాటించని గాయత్రి మెస్, నూర్ బ్లూ డైమండ్, బాలాజీ మహవీర్ స్వీట్స్, ఎస్ఎఫ్ ఫాస్ట్‌ఫుడ్, బాలాజీ శ్రీరాం స్వీట్స్, శ్రీలక్ష్మీ నరసింహా ఫాస్ట్‌ఫుడ్‌లలో తనిఖీలు చేసి వారికి 13 వేల రూపాయలు జరిమాన విదించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. తనిఖీల్లో వార్డు అధికారులు శ్రీనివాస్, శివరాజ్, వెంకట్‌స్వామి, కర్ణాకర్, ఎల్లయ్య, రాజశేఖర్, రవీందర్, సైదయ్య, నవీన్, తదితరులు ఉన్నారు.

## కొత్తగూడ ఎస్ఐగా కుశ కుమార్



**ప్రజాపక్షం/ కొత్తగూడ :** కొత్తగూడ ఎస్ఐ గా కుశ కుమార్ బుధవారం విధుల్లోకి చేరారు. కొత్తగూడ లో విధులు నిర్వహించిన దిలీప్ బదిలీ పై వెళ్ళగా ఖమ్మం జిల్లా కేంద్రం లో ఎస్ఐగా విధులు నిర్వహించిన కుశ కుమార్ బదిలీ పై వచ్చారు. ఈ సందర్బంగా ఎస్ఐ కువ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రత ను కాపాడేడెందుకు కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు.

## కొనసాగుతున్న బదిలీలు

**ప్రజాపక్షం/నెక్కొండః** రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లోని అధికారులను బదిలీ చేస్తున్న క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రాల్లోని హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన విజయ ఏఎన్ఎం హనుమకొండ ఐసిడిఎస్‌కు, కరుణశ్రీ చంద్రుగొండ ఏఎన్ఎం సంగెం మండలం, బొల్లికుంట సబ్ సెంటర్‌కు శ్యామ్ ఎంజిఎంకు బదిలీ అయ్యారు. వీరితో పాటు పూర్ణచందర్ కానిస్టేబుల్ నల్లబెల్లికి బదిలీ కాగా హనుమకొండ ట్రాఫిక్‌లో పనిచేస్తున్న తిరుపతి నెక్కొండకు బదిలీపై వస్తున్నారు. 39 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులను స్థానచలనం చేసి ఇదే మండలంలో ఇతర గ్రామాలకు అధికారులు సర్దుబాటు చేశారు.

# గుడికి దారి సమస్య పరిష్కారం..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో గత 15 రోజులుగా నెలకొన్న దుర్గమ్మ గుడి భూసమస్య మండల అధికారుల చొరవతో బుధవారం పరిష్కారం అయింది. గ్రామంలోని దుర్గ మ్మ గుడికి వెళ్లేందుకు ఉన్న దారి తమ భూమిలోంచి ఉందని కొందరు అడ్డుపడటంతో వివాదం చెలరేగింది. ఇదే విషయమై గత వారం రోజుల క్రితం గ్రామస్తులు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టగా బుధవారం తమ సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లిన తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్ఐ మహిపాల్ రెడ్డి ఇరు వర్గాలతో మాట్లాడి గ్రామస్తులందరి సమక్షంలో దుర్గమ్మ గుడి దారి వివాదాన్ని పరిష్కారం చేశారు. దుర్గ మ్మ దేవాలయ దారి వివాదాన్ని పరిష్కరించేందుకు తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్ఐ మహిపాల్ రెడ్డి గ్రా మానికి వచ్చి సర్వేనెంబర్ 268/అ, 268/ఆ గురించి తాజామాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, షేక్ చాంద్, గ్రామ పెద్దలు చిట్యాల పోచయ్య, కమ్మరి కృష్ణ,కుక్కల ముత్యాలు, కమ్మరి రవీందర్, శామీర్ పేట ఆంజనేయులు, బ్రాహ్మ చారి, కుక్కల నవీన్ ఖాజాపాషా, మరికొంత మంది గ్రామస్తులతో దారి విషయం చర్చించడం జరిగినది.ఇరువర్గాల ఒప్పందం మేరకు దుర్గమ్మ గుడికి మెయిన్ రోడ్డు నుండి 30 ఫీట్ల రోడ్డు, గుడి వెనకాల 20 ఫీట్ల స్థలాన్ని విడిచి పెట్టాలని అధికారుల ముందు ఒప్పుకొని వెంటనే హద్దులు కూడ ఏర్పాటు చేసుకోవడంతో సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 149 లో నెలకొన్న భూవివాదం గురించి తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్ఐ మహిపాల్ రెడ్డి, గ్రామస్తుల సమక్షంలో కుక్కల ముత్యాలు, కుక్కల నవీన్, షేక్ చాంద్ షేక్ జహంగీర్ లకు ఏర్పడిన వివాదం పరిష్కారం కోసం ఇరువర్గాల భూమిని టీపన్ ప్రకారం సర్వే చేసుకుని, రికార్డులను కూడ సరి చేసుకుందామని ఒప్పందం చేసుకోవడం జరిగినది.

# బాలలు బడిలో ఉండాలి...వీధుల్లో కాదు

### జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రంగాపూర్ గ్రామ స్పెషల్ అధికారి సోమరెడ్డి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** బాలల వీధుల్లో కాదు బడిలో ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రంగాపూర్ గ్రామ స్పెషల్ అధికారి సోమరెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని రంగాపూర్ గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గ్రామస్తులందరికి బడి బయట పిల్లలకు సంబంధించిన విషయాల గురించి అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జై ఓంకార్ జిల్లా పరిరక్షణ అధికారి, గ్రామ స్పెషల్ అధికారి సోమరెడ్డి హాజరై పిల్లలు బడిలో ఉండాలని వీధుల్లో కాదని వారు చదువుకుంటే మంచి పౌరులుగా నిలుస్తారని వారి జీవితంలో ఎదగాలంటే చదువు చాలా ముఖ్యమని ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ మనం బాగుండాలంటే మన చుట్టు ఉన్న సమాజం కూడా బాగుండాలని అందుకోసమని గ్రామాల్లో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను అభివృద్ధి చేయడం వలన పిల్లల సమస్యలు సులువుగా తెలుస్తాయని వెంటనే వాటికి పరిష్కార మార్గం చూసే విధంగా చూడొచ్చని తెలిపారు. బడి బయట పిల్లలు ఉన్న విషయం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని, అలా చేయడం వలన చెప్పిన వారి వివరాలు రహస్యంగా ఉండబడతాయన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలు ఎవరైనా కనిపిస్తే వెంటనే 1098 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిసిపియూ విభాగం బండారి జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజిని, సూపర్‌వైజర్ విక్రమ్, పోలీస్ సిబ్బంది మమత, రాకేష్, శ్రీనివాస్, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో గల సుందరయ్యకాలనీ గ్రామస్తులకు కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సంస్థ కోఆర్డినేటర్లు డాక్టర్ తరుణ్‌తో కలిసి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి సుమారు వంద కుటుంబాలకు జ్వరం, దగ్గు, జలుబు తదితర అత్యవసర మందులు కలిగిన మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలని, మీ గృహాల చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లోకి దోమలు రాకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని, ఇంటి చుట్టుప్రక్కల మూడు రోజులకు మించి నీరు నిల్వ ఉంటే ఆ నీటిని పారబోయాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం లలితాదేవి, యానిమేటర్‌లు పొడెం స్వరూప, కీసరి ప్రసాద్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో కూలీలతో న్యాయ విజ్ఞాన సదస్సు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బండారుపల్లి శివారులో వ్యవసాయ కూలీలతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఉచిత న్యాయం, సాగు చట్టాలు, వివిధ హక్కులకు సంబంధించిన చట్టాల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** వర్షాకాలం అయినందున నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులపై వార్డుల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం అయినందున వార్డుల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ మురికి కాలువలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. అదేవిధంగా మురికి నీరు వర్షపునీరు తరలింపు ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేగాక ఇంటి పన్నుల వసూలు వాన మహోత్సవాల నిర్వహించడం అంటే అంశాల తోపాటు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ చల్ల మురళి, వార్డు అధికారులు రాములు, ఉదయం సురేషు, రాజు, విజయలక్ష్మి, రణదీపు, ఆంజనేయులు, పరశురాం రెడ్డి, పాపారావు, రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఆసుపత్రిలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని, ,రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు కొనసాగించాలని డిప్యూటీ డిహెంచ్ఓ సునంద అన్నారు. బుదవారం కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంది ప్రాథమిక కేంద్రంలో విదులు నిర్వహిస్తున్న రామమణి కొండాపూర్ వైద్య శాఖ అధికారిగా జిల్లా వైద్యారోగ్యశాఖ డిప్యూటేషన్ పై బదిలి చేయగా వైద్యాధికారిగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా డిప్యూటీ డిహెంఎచ్ఓ సునంద ,మండల విద్యాధికారి రామమణి మాట్లాడుతూ ఆసుపత్రిలో అవసరమైన మందులు అన్ని వసతులు ఉన్నాయన్నారు. వైద్యులు సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తేజస్వీ ,అఖిల సిహెచ్ఓ లక్ష్మి నారాయణ సిబ్బంది తదితరులున్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి :** రాయపర్తి మండల డిప్యూటీ తహసిల్దార్ గా ఘంకిడి శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ ఆర్డిఓ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి బదిలీ పై రాయపర్తి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కు తహసిల్దార్ ఎం శ్రీనివాస్ పుషగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కరెంట్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** పంట పొలాలలో, అడవుల్లో కరెంట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని పస్రా సిఐ గద్ద రవీందర్ హెచ్చరించారు. బుధవారం పస్రా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐతో కలిసి సిఐ కరెంట్ ఉచ్చులు పెట్టే వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరికొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారన్నారు. వీటి వలన మనుషులు ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, గతంలో పస్రా పరిధిలో ఇటువంటి ఘటనలు జరిగిన దృష్ట్యా రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఇక మీదట ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ చెప్పారు.



## 24 గణపురం ఎస్సై సాంబమూర్తి బదిలీ

ప్రజాపక్షం/గణపురం : గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి బదిలీ అయ్యారు.ఆయనకు భూపాలపల్లి సీసీఎస్‌లో పోస్టింగ్ ఇచ్చారు.ఆయన స్థానంలో ములుగు వీఆర్‌గా ఉన్న అశోక్‌ను గణపురం ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ప్రజాపక్షం/గణపురం : గణపురం మండలంలోని చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని డాక్టర్ కు సూచించారు. గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు సబ్ సెంటర్లకు ప్రతిరోజు ఏఎన్ఎంలు వెళ్లే విధంగా చూడాలన్నారు. అనంతరం రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవ మనుగడ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి వాతా వరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని మొక్కల తోనే మానవ మనుగడ సాధ్యమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలిసు కార్యాలయంలో పోలిసు అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఎస్పి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ, పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పీ

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను బుధవారం కాటారం డిఎస్పీ రాంమోహన్ రెడ్డి సందర్శించారు. అనంతరం డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, సిబ్బందికి ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం డిఎస్పీ పోలీసు స్టేషన్‌లోని ఫైళ్లను తనిఖీలు చేసారు. భారీ వర్షాల కారణంగా సెలవుపై తమ ఇండ్లకు వెళ్ళకుండా ప్రజలకు సేవలందించాలని సూచించారు. అనంతరం డిఎస్పీ గోదావరి పుష్కర ఘాట్ తీరాన్ని సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఏఎస్ఐ రాజేశం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకుతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



ప్రజాపక్షం/ఏటూరు నాగారం : డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలని ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధ వారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు.ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ సూచనల మేరకు మాదకద్రవ్యాలు, యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు,నిర్వహించారు. సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. కళాశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడ కాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు, అడిక్షన్‌గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. ఈ క్రమంలోనే విద్యార్థులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను, విద్యార్థులను చైతన్యం చేయాలని వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరాతో పాటు వాడకం అంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/తొర్రూరు : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎంఎల్ఏ కేటీఆర్ జన్మదిన వేడుకలను మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే యంగ్ అండ్ డైనమిక్ లీడర్‌గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన కేటీఆర్ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి తప్పు చేశామని ప్రజలు అనుకుంటున్నారని, సకాలంలో వర్షాలు పడకపోవడంతో ముందు చూపులేక కాళేశ్వరంలో నీళ్లు లేకపోవడంతో వ్యవసాయం కుంటుపడిందని, రైతు బంధు లేక పెట్టుబడులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు వివారిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు అధైర్య పడొద్దని, మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ వస్తుందని, ప్రజలకు సంతోషాన్ని తెస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, తొర్రూరు మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కుర్ర శ్రీనివాస్, కర్నె నాగరాజు, అంకూస్, రాయిశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ




ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : డ్రైవర్ల స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించవచ్చునని ఎస్ఐ ఉపేందర్ అన్నారు. ప్రమాదరహిత వారోత్సవాలలో భాగంగా బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని టిఎస్ ఆర్‌టీసీ బస్సు డిపోలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి డిఎం పద్మావతి అధ్యక్షత వహించగా పెద్ద వంగర ఎస్ఐ జి. ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో అనేక ప్రమాదాలు జరుగుతాయని, డ్రైవర్లు అప్రమత్తతను పాటిస్తే ప్రమాదాలను నివారించుకోవచ్చునని, వర్షాకాలంలో వాహనాలు జారే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందుకని అతివేగంగా వాహనాలను నడుప వద్దన్నారు. ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వీయ నియంత్రణ ముఖ్యమన్నారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడుపొద్దన్నారు. డిఎం పద్మావతి మాట్లాడుతూ ఆర్‌టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. ప్రయాణీకుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో డ్రైవర్ల పాత్ర ముఖ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎఈ విజయ్, ఎస్‌టిఐ రజిత, ఆర్ఎస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి నగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నందమూరి నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో సుదీర్ఘకాలం పని చేస్తూ నేడు బదిలీపై మరొక చోటికి వెళుతున్న హెచ్ఎం బాల, ఉపాధ్యాయులు అనిత, సాయికృష్ణ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి శాలువాలు అందించి బొకేలతో, షీల్డులు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఈ ప్రాంతంలో విద్యార్థులకు మంచి విద్యను అందించారని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎక్కడికి వెళ్ళినా విద్యార్థులకు మంచి విద్యనందించి వారు మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు అని అందరూ ఈ ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి గా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎగరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాల్య గారికి ఉపాధ్యాయులు అనిత, సాయి కృష్ణ లను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, రఘు, అంగన్వాడీ టీచర్లు సౌమ్య శ్రీ, ఆండాలు మంగ, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మార్నేని కిరణ్, మంద శంకర్, తండా శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటల పరిశీలన



ప్రజాపక్షం/చిట్యాల ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు సాగు చేసే ఆసక్తి గల రైతులు మండలంలో ఎవరున్నా ముందుకు రావాలని ఉద్యాన శాఖ భూపాలపల్లి డివిజన్ అధికారి సునీల్ కు మార్ అన్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకములో భాగంగా బుధవారం మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పర్ష సరస్వతి అనే రైతు సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించి రైతుకు పలు సూచనలు చేశారు.ఉద్యాన అభివృద్ధిలో భాగంగానే రైతులకు అరటి, బొప్పాయి, జామ, మామిడి తోటలకు ప్రభుత్వం రాయితీ కలిపిస్తుందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు రావుల సురేష్, దుబాసి నర్సయ్య తోటలను సందర్శించి పరిశీలించి వైవిధ్య భరితమైన రీతిలో ఆయిల్ ఫామ్‌లో అంతర్ పంటలుగా బీర, టమాట, కాకర వంటి కూరగాయల సాగును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వారికి పంటలపై పలు రకాల మేలుకువలు పాటించాలని సూచనలు చేశారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ నాటిన మూడు సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ తోటలోని చెట్ల మధ్యలో అంతర్ పంటలు వేసుకోవచ్చని, మండలంలో ఆయిల్ ఫామ్,ఇతర పండ్ల తోటల సాగుపై ఆసక్తి గల రైతులు ఎవరైనా ఉంటే వారిని సంప్రదించాలని, రైతులకు అందుబాటులో ఉంటానని అధికారి తెలిపారు.

## విద్యార్థినిలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

ప్రజాపక్షం/గణపురం : గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహం విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని బిసి సంక్షేమ శాఖ సహా య అధికారి దాడోల్ల క్రాంతి కిరణ్ వసతి గృహ సంక్షేమ అధికారి గౌరోజు మాధవి లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రస్తుత భవనం భారీ వర్షాల వల్ల కురుస్తుందని కొన్ని గదుల్లో పెచ్చులూడి పడుతున్నాయని దీంతో విద్యార్థినిలను ఇంటికి పంపించడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితిని జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారం రోజుల్లో విద్యార్థినిలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని వారన్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వసతి గృహంలో ఉన్న విద్యార్థినిలందరికీ వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయ న్నారు. హాస్టల్ పరిస్థితి పై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిగి తెలుసుకున్నారని వారం రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని చెప్పారని వారన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో అనేక మైనటువంటి సమస్యలతో సతమతమవుతున్న విషయం ప్రభుత్వానికి పట్టదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యా రంగానికి ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీలో 30 నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ గాని ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్లపైగా పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాత నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి ఈశ్వర్, అఖిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని మోడల్ స్కూల్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సందర్శించి పరిశీలించారు. మోడల్ స్కూల్ నందు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 14 లక్షలు ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. ఈ పనులు తర్వితగతిన పూర్తి చేయాలని అ న్నారు. అందుకు గాను పంచాయతీ రాజ్ ఇంజనీర్ మధు, ప్రిన్సిపాల్ అనిత, వర్క్స్ కమిటి చైర్మన్, పేరెంట్స్ కమిటీతో సమావేశం నిర్వహించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## వైద్యంలో నిర్లక్ష్యం వద్దు



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల పట్ల వైద్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లకు సూచించారు. నేరుగా పేషెంట్ల వద్దకు వచ్చి వైద్యం సరిగా అందుతుందా లేదా వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని, రోగులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆసుపత్రి వైద్య బృందం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. రికార్డులను పరిశీలించారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేరు వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య



**ప్రజాపక్షం, కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కొండ మీది పద్మ (40) గత కొంత కాలంగా నడుము నొప్పి, కిడ్నీ నొప్పితో బా ధపడుతుండగా అట్టి బాధను భరించలేక ఈనెల 19 సాయంత్రం 6 గంటలకు గుర్తు తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పద్మ భర్త కొండమీది సీతయ్య ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించగా ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా ఈనెల 23 రాత్రి సుమారు 11 గంటలకు మృతి చెందగా భర్త సీతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. అదే విధంగా మండలంలోని గూనిపర్తి గ్రామానికి చెందిన బుర్ర హారిక (17) పదవ తరగతి పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ చదువు కోసం తనకు చదువు ఇష్టం లేదని ఇంటి వద్ద ఉంటానని అనడంతో హారిక బుర్ర సాంబయ్య ఇంటి వద్ద ఏం చేస్తానని మందలించడంతో మనస్థాపానికి గురైనా హారిక గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అప్పటికే హారిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈనెల 24న ఇద్దరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేరువేరుగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడటమే నాస్తికత్వం

భానాసా 3వ రాష్ట్ర మహాసభల్లో
ప్రొ.ఖాసీం, డాక్టర్ జిలకర శ్రీనివాస్




**ప్రజాపక్షం/హనుమకొండ:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ నేటికి కొనసాగుతున్న సకల అసమానతల నిర్మూలన కోసం పోరాటం చేసి ప్రజల మధ్యనున్న అసమానతల తొలగింపు కోసం నిరంతర అధ్యయనం చేసి పోరాటం చేయడమే నాస్తికత్వమని ద్రవిడ కళగం నేత కుమరేషన్ అన్నారు. బుధవారం వడ్డేపల్లి రోడ్‌లోని పిఆర్ఆర్ భవన్‌లో భానాస జాతీయ కమిటీ సభ్యుడు జె.రవి, ఉప్పులేటి నరేష్‌ల అధ్యక్షతన జరిగిన భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడలేని అసమానతలు భారత దేశంలో ఉన్నాయని, మనిషి పుట్టుకతోనే దేశంలో వివక్ష మొదలవుతుందన్నారు. అంటరానితనం, పేదరికంతో ప్రజలు పుడుతున్నారని, కుక్కలు, పందులు తిరిగే బసారులో మనుషులు తిరగరాదలే నిబంధనలు పెట్టి వేల సంవత్సరాలు అణిచిసిన దేశ పాలకులు నేటికి ఎన్నో అసమానతలు కొనసాగిస్తూ ప్రజలను నిత్యం దోపిడి చేస్తున్నారని అన్నారు. నాస్తిక నాయకులు ప్రజలను చైతన్యం చేసి దేశంలోని అజ్ఞానం, అసమానతలను తొలగించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మ న్, ప్రొఫెసర్ ఖాసీం, రచయిత గురిజాల రవీందర్, భానస జాతీయ కమిటీ సభ్యులు సాయిని నరేందర్, జె.రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విసికె పా ర్టీ కార్యనిర్వహక అధ్యక్షులు మచ్చ దేవేందర్, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు వెంగల్ రెడ్డి, బానాస నాయకులు జ్యోతికుమార్, చార్వాక, శ్యామల, రామంచ భరత్, గుమ్మడిరాజుల సాంబయ్య, పెండ్యాల సుమన్ వేదాంత మౌర్య, సంతోష్, స్వప్న, అశోక్, గుత్తికొండ చక్రాధర్, రాదండి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసేందుకు పోతే బైండోవర్ బెదిరింపులు

ములుకనూరు ఎస్ఐపై
పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భూ వివాదంలో గొడవ జరిగితే ఫిర్యాదు చేసేందుకు ములుకనూరు పోలీస్‌స్టేషన్‌ను అశ్రయిస్తే తనను బైండోవర్ చేస్తానని ఎస్ఐ బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన పాక సంపత్ బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ములుకనూరులో బాధితుడు పాక సంపత్ మీడియాకు తెలిపిన వివరాల మేరకు ముస్తాఫాపూర్ పరిధిలో కొత్తపల్లి తండాకు చెందిన పాక సంపత్‌కు అదే గ్రామానికి చెందిన దరావత్ స్వామి, సంపత్ మధ్య భూమి హద్దుల వివాదం ఉంది. ఈనెల 3న భూ పంచాయితీ జరుగుతుండగా చంపుతామని తనను బెదిరించినట్లు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసాడు. కాగా ఎస్ఐ కొత్తకొండ రంగారెడ్డి తండాకు చెందిన ఓ వ్యక్తిని మధ్యవర్తిగా పంపించి డబ్బుల కోసం డిమాండ్ చేసినట్లు ఆరోపించాడు. ఈనెల 13న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మరోసారి ఫిర్యాదు చేయగా ఆన్‌లైన్ రసీ దు ఇచ్చినట్లు తెలిపాడు. భూ వివాదం ఉండగానే ఆ భూమిలో సదరు వ్యక్తులు బోరు వేస్తుంటే అభ్యంతరం తెలిపినందుకు తనను బైండోవర్ చేస్తానని ఎస్ఐ సాయిబాబు ఫోన్‌లో బెదిరించినట్లు చెప్పాడు. తనను ఇబ్బందుల గురిచేసిన ములుకనూర్ ఎస్ఐ, రంగారెడ్డి తండా కు చెందిన వ్యక్తిపై పోలీసు కమీషనర్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారు లు, ఎల్కతుర్తి సిఐకి వివరణ ఇచ్చినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

మండల తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం / వేలేరు :**ఉపాధ్యాయుల సమస్యలసాధన కోసం పిఆర్‌టియు 50 సంవత్సరాలుగా సధీర్ఘ పోరాటం సాగిస్తోందని కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యమని హనుమకొండ జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బగాంధి పాఠశాలలోని ఉపాధ్యాయులను పిఆర్‌టియులో సభ్యత్వం నమోదు నిర్వహణకార్యక్రమంలో బాగంగా వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడారు పిఆర్‌టియు గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా క్రుషిచేస్తోందని అన్నారు గతప్రభుత్వాలు పిఆర్‌టియు సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పిఆర్‌టియు యూనియన్ సమస్యలు పరిష్కరిస్తున్నదని విధ్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడడం జరుగుతుందని అలాగే పాఠశాలలో అటెండర్లతో పాటు స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెల్లే ప్రయత్నం చేస్తామని అన్నారు మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పిఆర్‌టియు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని అధికంగా చేయించాలని కోరారు కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు రొండ్ల భానుప్రసాద్, ప్రధానకార్యదర్శి పతంగి సమ్మయ్య,మండల మాజిఅధ్యక్షుడు రవిందర్‌రెడ్డి,పిఆర్‌టియు రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,దండ కోమల్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్,ప్రభాకర్‌రెడ్డి,జాన్‌సింగ్,మాలకొండరెడ్డి, రమేశ్,మురహరి,జిల్లాప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరిశెట్టి రాజన్న,శ్రీదేవి,శ్రీను, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 వరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 31 వరకు అన్ని గ్రామాలలో మొక్కలు నాటడం పూర్తి చేయాలని డీఆర్డీఏ పీడీ, మండల ప్రత్యేకాధికారి మొగులప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, పంచాయితి కార్యదర్శులు, ఎంపీవో, ఏపీఓలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, పంచాయితి కార్యదర్శులు అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రతి గురువారం గ్రామంలోపి పాఠశాలలు తనిఖీ చేయాలని, మంగళ, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు, వాటరింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామంలో కుక్కల బెడద నుండి ప్రజలకు కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎ రాములు, తహశిల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండలోని సమ్మయ్య నగర్ అభివృద్ధి కమిటి ఆద్వర్యంలో బుధవారం కట్ట మైసమ్మ బోనాల సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలలో సమ్మయ్య నగర్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల ప్రజలు పాల్గొని ఎంతో భక్తి శ్రద్దలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా సమ్మయ్య నగర్ వాసులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి భక్తులకు కొంగు బంగారంగా విరాజల్లుతున్న అమ్మవారిని ప్రతి సంవత్సరం ఘనంగా కొలుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మడిపల్లి సాంబయ్య, పోతుగంటి ఎల్లస్వామి, జీడిమెట్ల రవి, డెంగు దామోదర్, జిలుకర స్వామి, జిల్లపల్లి సుధాకర్, మేడిపల్లి నరేష్, గూడూరు సురేష్, సర్వ మహేందర్, డెంగు నగేష్, గూడూరు సదానందం,తౌటం పెద్ద వెంకటయ్య, రావుల నర్సింహా, రావుల వెంకటేష్, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండు దాటినా.. కుర్చీ ఖాళీ




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు, రైతులు అగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మధ్యహ్నం పన్నెండు దాటిన డిప్యూటి తహసిల్దార్ కుర్చీ ఖాళీగా కనిపించడంతో ఆయనతో పనిఉన్న వారు వెనుదిరిపోతున్న పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి తహసీల్దార్ సమయానికి హజరైన కిందిస్థాయి సిబ్బంది తరుచు సమయపాలన పాటించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, పాత పహనీలు అవసరం ఉన్నవారికి సిబ్బంది విధుల్లో లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## హన్మకొండలో కల్కి బుజ్జి ప్రమోషన్




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండలోని ఏషియన్ మాల్‌లో కల్కి సినిమాలోని బుజ్జి ప్రమోషన్‌ను నిర్వహించారు. ఏషియన్ మాల్‌లో ప్రేక్షకులకు, ప్రజలకు బుజ్జిని సందర్శనగా పెట్టడంతో బుజ్జిని చూసేందుకు ప్రజలు తరవి వచ్చారు. దీంతో ఆ ప్రాంతో సందడి నెలకొంది. ఇటీవల విడుదలైన కల్కి సినిమా ఏక కాలంలో బాక్సాపీస్ దగ్గర వెయియ కోట్లు కలెక్షన్ చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమాలో హీరో ప్రభాస్ వాహనంగా వాడిన బుజ్జిని హన్మకొండకు తీసుకువచ్చి ఏషియన్ మాల్‌లో మాల్ యజమాని మాగంటి హరి సాయి క్రిష్ణ అందరూ చూఏ విదంగా, పోటో షూట్ చేసుకునేందుకు అనువుగా ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా వీక్షకులు పోటోలు, వీడియోలతో పోన్‌లలో తీసుకుని సందడి చేశారు.

## 25న విశ్వబ్రాహ్మణ అర్చక సమావేశం

**ప్రజాపక్షం/మరిపెడ:** విశ్వబ్రహ్మణ అర్చక సమావేశం ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తాటిపాముల శివకృష్ణ చార్యులు తెలిపారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విశ్వబ్రహ్మణ అర్చకుల హక్కుల సాధన లక్ష్యంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కొడకండ్ల తహసీల్దార్ అంజయ్య బదిలీ



ప్రజాపక్షం/కొడకండ్ల : కొడకండ్ల తహశీల్దార్ చిలుకల అంజయ్య బుధవారం సాధారణ బదిలీల లో భాగంగా వికారాబాద్ జిల్లాకు బదిలీ కావడం జరిగింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశా నుసారం ఆయన కొడకండ్ల తహశీల్దార్ కార్యా లయం నుండి రిలీవ్ కావడం జరిగింది. దీంతో నాయబ్ తహశీల్దార్ కోలా చంద్రమోహన్‌కు కొడ కండ్ల తహశీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించడం జరిగింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం



ప్రజాపక్షం/జఫర్‌గడ్: ప్రభుత్వ ఉద్యోగులకు బది లీలు సాధారణమని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు పద్మ అన్నారు. బుధవారం మ ండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఉపా ధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇదే పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సుస్మిత బదిలీపై వె ళ్లడంతో వారిని పాఠశాలలో ఘనంగా సన్మానించ డం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానం లో ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఎంతో ఆనంద మన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను తో టి ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఏపిపీసీ చైర్మన్ రేణుక, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గాదె పుష్పరాణి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## బ్యాంకుల తనిఖీ



ప్రజాపక్షం/రఘునాథపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మొ దటి విడత రూ.1లక్షలోపు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా బుధవారం జనగామ ఆర్డీవో కొము రెల్లి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకులను సందర్శించి రైతు రుణమాఫీ అమలు ఏ విధంగా చేస్తున్నారు అనే దానిపై సంబంధిత బ్యాంకు అధికారులను వివరాలు అడిగి సంబం ధిత రుణమాఫీ పత్రాలను పరిశీలించడం జరిగిం ది. అదేవిధంగా రైతు బ్యాంక్ లోన్ ద్వారా గతం లో క్రాఫ్ లోన్ పొందిన రైతులకు ప్రభుత్వం అంది స్తున్న రైతు రుణమాఫీ వల్ల బ్యాంక్ అధికారులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా లేదా అనేదా నిపై బ్యాంకుకు వచ్చిన రైతులతో ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలలో తహశీల్దార్ పురం యుగంధర్, ఏఈవోలు పాల్గొన్నారు.

# పట్టణంలో కుక్కల బెడద నివారించండి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: మెదక్ జిల్లా కేంద్రంలో అధికారుల, పాలకుల నిర్లక్ష్యం వలన ప్రతి వార్డులలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ చిన్నారులపై దాడులు చేస్తున్న మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకు లు కొండన్ సురేందర్ గౌడ్, బొద్దుల కృష్ణ ఆరోపించా రు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ, మెదక్ జిల్లా కేంద్రంలో అ ధికార యంత్రం పనిచేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా పట్టణం లో వీధి కుక్కల బెడద అధికంగా ఉండడంతో బడికి వచ్చే విద్యార్థులు వీధి కుక్కల బారిన పడి ఆసుపత్రిలో పాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ము న్సిపల్ కమిషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ మెదక్‌లో ఎనిమల్ గేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని దీని ద్వారా వీధి కుక్క ల బెడదను నివారించవచ్చని సూచించారు. అధికారు లతో కాకపోతే ఎనిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి నిర్వ హించేందుకు పట్టణంలో భిక్షాటన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అంతే కాకుండా మెద క్ పట్టణ సమస్యలపై త్వరలో జరగనున్న మున్సిపల్ స ర్వసభ సమావేశం ను అడ్డుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని స్పష్టం చేశారు.

## సీజనల్ వ్యాధుల నివారణ



ప్రజాపక్షం/నిజాంపేట : ఈ వర్షాకాలంలో సీజ నల్ వ్యాధులు రా కుండా నివారణ చర్యలు చేపట్టాలని హెల్త్ సూప ర్వైజర్ ఉజాలరాని అ న్నారు. మండల పరిధి లోని కే వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండాలం టే ప్రతి ఇంటి చుట్టుముట్టు మురికి నీరు చేర కుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు. తొట్టిలలో డబ్బాలలో సీసాలలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి ప్రేమ, హెల్త్ వెల్నెస్ సెంటర్ స్టాపు ఎంఎల్ హెచ్‌పి స్వాతి, ఎంపీ హెచ్‌వి రమ్య, అర్చన, ఆశ, కవిత, అంగన్వాడీ టీచర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ఎంపిడిఓగా రఘు

ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట ఇంచార్జ్ ఎంపిడిఓగా ఎన్.రఘు బుధవా రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తన స్వంత జిల్లా నిజామాబాద్‌కు బదిలీపై వెళ్లారు. అంతేకాకుండా ఇక్కడ సుమారు ఐదు సంవత్సరాల నుండి ఎంపిఓగా పని చేసిన లక్ష్మీకాంతరెడ్డి కామారెడ్డికి బది లీపై వెళ్లగా ఇంచార్జ్ ఎంపిఓగా పాపన్న పేట పంచాయతీ సెక్రెటరీ సహెంకు బాధ్యతలు అప్పగించారు.



## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: విద్యార్థు లకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలె క్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. బుధ వారం మండలంలోని వనపర్తి గ్రామ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల లను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను తనిఖీ చేసి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. అనంతరం వనపర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సంద ర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనం అందించాలని, చిన్నారులు ప్రతి రోజు కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెం ట డీపీవో వినోద్‌కు మార్, డీఈవో రాము, డీడబ్ల్యూసీ జయంతి, ఉద్యానవన శాఖ అధికారిణి కేఆర్ లత, తహ శీల్దార్ వినయ లత, సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: విద్యార్థులతోపాటు తల్లిదం డ్రులు కూడా మమేకమవ్వాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హానా అన్నారు. పట్టణంలోని నారాయణ పాఠశాలలో డీజీఎం రిజ్వానా ఆధ్వర్యంలో చిన్నారులు, తల్లిదండ్రులకు ఏకరూప దుస్తుల ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏకరూప దుస్తులతో తాము తల్లి దండ్రులు సమానమనే భావన చిన్నారుల్లో కలుగుతుందన్నారు. దీంతో వారు చదువుల్లోను, సమాజంలోను చురుకుగా ప్రవర్తిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ శిరీష, వైస్ ప్రిన్సిపల్ శ్రీలేఖ, ఏఈ నరసింహాచారి, ఉపాధ్యాయులు అనిత, మమత, స్వాతి పాల్గొన్నారు.



## నిధుల దుర్వినియోగంపై విచారణ



ప్రజాపక్షం/రఘునాథపల్లి: గత ఐదేళ్ల కాలంలో రఘునాథపల్లి గ్రామ పంచాయితి నిధులు దుర్వినియోగానికి మాజీ సర్పంచ్ పాల్పడ్డాడని కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలె క్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కి స్థానికులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ పింకేష్ కుమార్ గ్రామ పంచాయితి కార్యాలయానికి చేరుకుని డీఎల్పీవో పార్థసా రధి సమక్షంలో గ్రామ పంచాయితి నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. ఇప్పటివరకు నిధుల దుర్వినియోగంపై ఎం దుకు విచారణ ఆలస్యం చేయారంటూ డీపీవో అనిల్‌కుమార్‌పై సీరియస్ అయ్యారు. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించి వాస్త వాలు ఏంటనేది త్వరగా పూర్తిచేసి నివేదిక ద్వారా అందించాలం టూ జాయింట్ కలెక్టర్ డీపీవో అనిల్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పురం యుగేందర్, ఎంపీడీవో శ్రీనివా సులు, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటే శ్వర్లు, పంచాయితి కార్యదర్శి కవిత, ఫిర్యాదు దారులు, స్థాని కులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : మహిళల్ని ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేయించింది ఎన్‌టిఆర్, కెసిఆర్ మాత్రమే అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, భవిష్యత్తులోనూ ఆ పార్టీ నాయకు ల మాటలు నమ్మి మోసపోద్దు అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కెటిఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక సంస్థల ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో లింగాలఘనపురం మండ లంలోని వెయ్యి మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశ్వంతాపూర్ సమీపంలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి లింగాలఘ నపురం మాజీ ఎంపిపి చిట్ల జయశ్రీ అధ్యక్షత వహించగా ఎర్ర బెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహి ళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం ఆర్థిక రంగంలో పురోభి వృద్ధి సాధిస్తుందన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డు తూ మహిళల్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంలోనే తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, లింగాలఘనపురం మండల పార్టీ అధ్యక్షులు శ్రీని వాస్, బిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జవహార్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ఎంపిక పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. దరఖాస్తులను వరంగల్ జిల్లా, మామునూర్‌లోని జవహర్ నవోదయ విద్యాలయ, పిన్‌కోడ్ 506166 చిరునా మాకు అందేలా పంపించాలన్నారు. అర్హత గల అభ్యర్థులందరు 6వ తరగతిలో ప్రవేశ పరీక్ష కొరకు ఆన్‌లైన్ దరఖాస్తును ఈనెల 16లోగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు www.jnvwarangal.gov.in అనే వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, ఇతర వివరాలకు 08702556373 ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఐనవోలులో కుక్కల స్వైర విహారం

ప్రజాపక్షం/ఐనవోలు : హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని పలుగ్రామాలలో కుక్కలు హడలెత్తిస్తు న్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా కుక్కలు గ్రా మంలోని పలు వీధుల్లో గుంపులు గుంపులుగా తిరు గు తూ రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాలనీలో, తండాల్లో చి న్న పిల్లలు చాలా మంది ఉండటం వల్ల తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడానికి ఆలోచిస్తు న్నారు. రోడ్డుకు వెళ్లాలంటే కుక్కలను చూస్తే భయంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రాత్రి సమయంలో ఏదైనా అత్యవసర సమ యంలో బయటకు వెళ్లామంటే కుక్కలు ఏ రూపంలో వచ్చి దాడి చేస్తాయోనని గ్రామస్తు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి అధికారులు స్పందించి ఎలాంటి అనర్థం జరుగక ముందు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ పంచాయితి పరిధిలో గల అంగన్వాడి కేం ద్రాన్ని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి ప నులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసిని అంగ న్వాడి చిన్నారులు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా జేసి పింకేష్‌కుమార్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల బరువు, పోషణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం బచ్చన్నపేటలోని జెడ్పీహెచ్ఎస్ పాఠ శాలను సందర్శించి వనమహోత్సవంలో భాగంగా పూలమొక్క ను నాటారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సం బంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన మర మ్మత్తుల పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ తనిఖీల లో అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో విశాలాక్షి, సీడీపీవో రమా దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఊసే ఎత్తని నిర్మలమ్మ



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** వడ్డించేవాడు మన వాడైతే ఏ వరుసలో కూర్చున్నా మనకు దక్కాల్సింది దక్కుతుంది. మనవాడు కాకుంటే ముందు వరుసలో కూర్చున్నా పచ్చడి మెతుకులే దిక్కంటారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల బీజేపీ సర్కార్ అనుసరించిన తీరు ఇందుకు అద్దం పడుతోందినీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు కేంద్ర ప్రభుత్వ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటూరు నాగారం మం ల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ప్రాజెక్టుల నుంచి మొద లుకుని పరిశ్రమల వరకు నిధుల కేటాయింపులో రిక్త హస్తాన్ని అందించింది. బడ్జెట్లో ఏపీ పునర్విభజన చట్టం గురించి పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ఎక్కడా తెలంగాణ ఊసేత్తలేదు. అక్కున చేర్చుకుని ఎనిమిది సీట్లు కట్టబెట్టినందుకు రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం రిటన్ గిఫ్టిది. మోడీ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి మరోసారి శూన్యహస్తం అందించింది. మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన రూ.48 లక్షల ఇరవై ఒక్కవేల కోట్ల బడ్జెట్లో నిబంధనల ప్రకారం రావాల్సిన నిధులు తప్ప ప్రత్యేకంగా రాష్ట్రానికి నయాపైసా ఇవ్వలేదు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి చేసిన వినతులను పట్టించుకోలేదు. మొత్తంగా చూస్తే 2024 కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మోడీ సర్కార్ మరో సారీ అన్యాయం చేసింది. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి శఠగోపం పెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏపీరీ ఆర్గనైజేషన్ యా క్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా, ఆ చట్టం పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరును మాత్రం ప్రస్తావించలేదు. అక్కున చేర్చుకుని అందలం ఎక్కిస్తే మోడీ సర్కార్ తె లంగాణ ప్రజలకు మంచి పాఠం నేర్పిందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు తమ పదవుల కోసం లాలూచి పడ్డారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జెడ్పిటిసి నామకరం చందు గాంధీ, మండల కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఖలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంపై కక్ష కట్టిన ప్రధాని నరేంద్ర మోడీ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** విభజన హామీలు అమలు చేయకపోవడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంపై కక్షగట్టిన ప్రధాని నరేంద్ర మోడీ నయా పైసా విదిల్చక పోవడం సిగ్గుచేటని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధ వారం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందుకు బాధ్యత వహిస్తూ రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు పార్లమెంటు సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు బిజెపి హామీలను నమ్మి ఓటేస్తే నిలువునా ముంచినట్లు విమర్శించారు. కేందర్రంలోని బడేబాయ్ నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని చోటే బాయ్ రేవంత్ రెడ్డిలు ఒక్కటై రాష్ట్రానికి తీరని ద్రోహం తలపెట్టినట్లు ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ తన పదవిని కాపాడుకునేందుకే బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, నేతలు అత్తెల్లి శ్రీనివాస్, గుంటుకు రాజు, కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సిపిఐ నిరసన



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణం లోని కారల్ మార్క్స్ కాలనిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని బడ్జెట్ పత్రాలను తగలపెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు వుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించ లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాథరాజు సతీష్, నూకల చంద్ర మౌళి, వేముల శ్రీకాంత్, ఆరబోయిన వెంకటేష్, పీక రవికాంత్, పొనగంటి లావణ్య, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీని బొంద పెట్ట డం ఖాయం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బిజెపికి తగిన బుద్ధి చెప్పడంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీని బొంద పెట్టడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ విమర్శించారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంతో పాటు విభజన హామీలు సైతం అమలు చేయని ఎన్డిఏ సర్కార్‌కు ఇక పతనం ప్రారంభమైనట్లేనని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా హామీలు గు ప్పించిన ప్రధాని నరేంద్ర మోడీ వాటిని విస్మరించగా, మరి ఇక్కడి నుండి గెలిచిన 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే ఇక్కడి బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు, కేంద్ర మంత్రులు ప్రధాని నరేంద్ర మోడీని నిలదీయాలని లేనిపక్షంలో వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తన బడ్జెట్లో తెలంగాణ పదం సైతం లేకపోవడం సిగ్గుచేటని వివరించారు.

# తెలంగాణకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

**ప్రజాపక్షం/ మరిపెడ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెలవంగా ఉందన్న బిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు రాష్ట్రల విభజన హామీలను విస్మరించి తెలంగాణకు మొండి చేయి చూపిన కేంద్రప్రభుత్వం కేంద్రంలో తన కుర్చీని కాపాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణం కోసం రూ. 15వేల కోట్లు కేటాయించిందని కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ ఇతర వామపక్షల నాయకులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీల్లో ఇద్దరు కేంద్రమంత్రులు ఉనప్పటికి తెలంగాణ నిధులు మంజూరి చేయించటంలో విఫలమైయ్యారని పలువురు విద్యావంతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### దశాబ్దకాలంగా తెలంగాణకు అన్యాయమే: డా. జాటోత్ రాంచంద్రునాయక్



ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయమే చేస్తుంది. బీజేపీయేతర రాష్ట్రాలపై చిన్న చూపు చూస్తున్న కేంద్రం ఈ బడ్జెట్‌లో తన కుర్చీ కాపాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌కు పునఃనిర్మాణం పేరుతో నిధులు మంజూరి చేసింది. తెలుగు రాష్ట్రాలో విభజన హామీల్లోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్, గిరిజన యూనివర్శిటీ, సాగునీటి ప్రాజెక్ట్‌లకు జాతీయ హోదపై కనీసం స్పందించలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఏం ప్రయోజనం చేయలేక పోయారు. విభజన చట్టంలో భాగంగా జిల్లాకు ఓ నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాల్సి ఉండగా స్పందించ లేదన్నారు.

### తెలంగాణకు నిధులు కేటాయించకపోవటం విడ్డూరం: గుడిపూడి నవీన్‌రావు



కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం వివక్ష చూపించింది. తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలను పదేళ్లలోనే పరిష్కరించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికి తెలంగాణపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది. ఎనిమిది ఎంపీలు ఉండి రాష్ట్రానికి నిధులు మంజూరి చేయించకపోవటం హాస్యస్పదంగా ఉంది. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం ప్రభుత్వం వివక్ష చూపిస్తుంది. తెలంగాణ హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

### బీజేపీ ఎంపీలు రాజీనామాలు చేయాలి: అబ్దుల్ రశీద్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు



రాష్ట్ర విభజన హామీలు విస్మరించటంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కనీసం నిధులు మంజూరి చేయలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది ఎంపీల్లో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నారని వారు తమ పదువులకు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ పునర్విభజన హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

## బడ్జెట్‌లో కేటాయింపులో వివక్ష

**ప్రజాపక్షం/నిజాంపేట :** 48 లక్షల ఇరవై ఒక్కవేల కోట్లతో కేంద్ర బడ్జేట్ ప్రవేశపెడుతే తెలంగాణకు కేటాయించింది గుండుసున్న, ఈ బడ్జెట్‌లో ఆంద్రప్రదేశ్, బీహర్ మినహిస్తే మిగిత 26 రాష్ట్రాలకు ప్రాదన్యత ఇవ్వకపోవడం బాధకరం.

### తెలంగాణకు మొండి చేయి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిందని వరంగల్ నగర ఎంసిపిఐ(యూ) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ద్రవ్యోల్బనాన్ని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలు, నిత్యం వాడుకుంటున్న వస్తువులు. ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు తదితర వాటికి అనేక ధరలు రోజు రోజుకు పెరిగికష్టాల పాలవుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఈబడ్జెట్‌లో అధిక బడ్జెట్‌లు కేటాయించడం జరిగిందని, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.

## బిజెపి ఎంపిలు రాజీనామా చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు తేలేని కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేశ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేశ్ మాట్లాడుతూ తెలంగాణకు నిధులు ఇవ్వడంలో కేంద్రం వివక్ష చూపుతున్నదని, బీజేపికి ఎనిమిది మంది ఎంపీలను తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మొండి చేయి చూపిస్తారా ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులు తేలేని బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే పదవులకు రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ ధర్నాలో సీనియర్ నాయకుడు బీరం సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాజుగౌడ్, మాజీ సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, నాగెల్లి సామేల్, కంచ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో కొత్తదనం ఏమీలేదు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** కేంద్ర బడ్జెట్‌లో కొత్తదనం ఏమి లేదని రాష్ట విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఆదుకోవాల్సి బాద్యత కేంద్రం పైన ఉన్నదని కానీ ప్రస్తుత బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయ్యి చూపారని మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం అన్నారు. 17 మంది ఎంపీలు ఉన్న రాష్ట్రంలో 8 మంది బిజెపి వారే అయిన తెలంగాణకు బడ్జెట్ లేదంటే ఆలోచించిల్సిన విషయమన్నారు. సరైన రీతిలో సదుపాయాలు లేనందున ఎంతో మం ది విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు ఇతర దేశాలకు పోవాల్సి వస్తున్నదని ఒక్కొక్క విద్యార్థి విదేశి యూనివర్సిటీలకు సుమారు 50 లక్షల వరకు చెల్లిస్తున్నరన్నారు.

## తెలంగాణకు అన్యాయం..

**ప్రజాపక్షం/రామాయంపేట :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కాంతారెడ్డి తిరుపతిరెడ్డి ఆరోపించారు. బుదవారం రామాయంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్బంగా ఆయన పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, సరాపు యాదగిరి, గజవాడ నాగరాజుతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఆంద్ర, తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకుండా మరోసారి బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.రామాయంపేట పట్టణంలోని టిఎస్‌డబ్ల్యూఆర్‌డిసి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నందున సమస్య పరిష్కారానికి కంతారెడ్డి తిరుపతిరెడ్డి విఎస్‌ఏ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్‌వో ప్లాంట్ నిర్మాణానికి కళాశాల ప్రిన్సిపల్‌కు 70వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

